విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 05 సెప్టెంబరు 2024 | 8 పేజీలు

కాళంగి రిజర్వాయర్ గేట్ మరమ్మతు పనులు

త్వరితగతిన పూర్తి చేయండి

- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి : కాళంగి రిజర్వాయర్ గేట్ మరమ్మతు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కేవిబి పురం మండల పరిధిలోని కాళంగి రిజర్వాయర్ ను ఎస్ఈ తెలుగు గంగ మదన గోపాల్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరితగతిన రిజర్వాయర్ గేట్ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. అక్కడి రైతులతో మాట్లాడారు.

2

విద్యార్థులు శ్రద్ధగా చదివి

మంచి ఉత్తీర్ణత సాధించాలి

- గురుకులంలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడాలి
- రక్షిత త్రాగు నీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలి
- విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

<u>విశాలాంధ్ర-సూళ్లూరు పేట:</u>

తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యా బోధన బాగుందని, విద్యార్థినులు శ్రద్ధగా చదవాలని సూచిస్తూ, పారిశుద్ధ్యం మెరుగుపడాలని, డ్రైనేజీ సక్రమంగా ఉండేలా, ఉన్న రక్షిత త్రాగు నీటికి ప్రత్యామ్నాయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థినులు కలిగిన పదవ తరగతి వరకు, ఇంటర్మీడియేట్ వరకు విద్య బోధన కలిగిన 1050 మంది విద్యార్థినులు ఉన్న గురుకుల పాఠశాల ఇది అని, ఇందులో విద్యా బోధన బాగుందని, గత సంవత్సరం 98 శాతం ఉత్తీర్ణత సాధించారని, అదే స్ఫూర్తితో ఈ సారి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

2లో

ఉత్తమ గురువులు వీరే...!

- జిల్లాలో 68 మంది ఎంపిక

విశాలాంధ్ర-తిరుపతి: గురు పూజోత్సవం పురస్కరించుకుని తిరుపతి జిల్లాలో 68మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతిలోని కచ్ఛపీ ఆడిటోరియంలో గురువారం నిర్వహించనున్న గురుపూజోత్సవం కార్యక్ర మంలో వీరిని సన్మానించనున్నారు. ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన వారిలో బాలాయపల్లె మండలంలో ఏ.చెన్నమ్మ (ఎంపీపీఎస్, అక్కసముద్రం)... బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో ఎం.లక్ష్మయ్య (జడ్పీహెచ్ఎస్, కల్లివెట్టు), పి.దేవేంద్ర (జడ్పీహెచ్ ఎస్, కల్లివెట్టు),

2

మత విద్వేషాలు రెచ్చగొడితే

పీడి యాక్టులు నమోదు

- జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్

విశాలాంధ్ర - వి.కోట: మండలంలో సోమవారం జరిగిన ఘటన అనంతరం గొడవలు సర్దుమణిగిన నేపథ్యంలో సోషియల్ మీడియా లో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కొంత మంది ప్రయత్నించడం గమనిస్తున్నామని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ అన్నారు. బుధవారం రాత్రి స్థానిక పోలీసు స్టేషన్ లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పరిస్థితి అదుపులోకి వచ్చిందని పేర్కొన్నారు ఇరు మతాలు నుండి పీస్ కమిటీ నీ ఏర్పాటు చేసి మత సామరస్యం కోసం సంఘీభావ ర్యాలీ కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొన్న జరిగిన సంఘటనలో ఎవరైతే గొడవల్లో పాల్గొన్నారో ఎవరైతే కర్రలు పట్టుకుని తిరిగారో ఎవరైతే రాళ్లు విసిరారో మా వద్ద అన్ని విడియోలు ఉన్నాయన్నారు.

2లో

ఒక మంచి మనిషి మనస్తత్వానికి పునాది బాల్యంలోనే పడుతుంది. ఒక మనిషి పరిపూర్ణ మానవుడు అయినాడంటే అతనికి బాల్య సంస్కారం అబ్బినట్లు. బాల్యం అనేది కేవలం బాల బాలికల చేతల్లోనే ఉంటుందా...? ఉండదు కాక ఉండదు. ముందు ఉపాధ్యాయులు చేతుల్లో... ఆ తరువాతనే తల్లిదండ్రుల చేతుల్లో. 'గురువు' అంటే చీకటిని పారదోలి వెలుగును నింపేవాడు. అంటే గురువు ఎంత గొప్పవాడో తెలుస్తుంది.

2

గురువులూ...!

పిల్లలకు ఇవి నేర్పిద్దాం

- నేడు ఉపాధ్యాయ దినోత్సవం

2లో

బర్డ్‌లో...

అత్యున్నత వైద్యప్రమాణాలు

- ఎక్కువ మంది రోగులు వినియోగించుకోవాలి
- టీటీడీ ఈవో జె.శ్యామలరావు

2లో

పిల్లలకు ఇవి నేర్పిద్దాం

విశాలాంధ్ర-తొట్టంబేడు : గురువు అంటే విద్యార్థులకు కానీ... వారి తల్లిదండ్రులకు కానీ ఎనలేని గౌరవం ఉండేది. గురువు మాటను విద్యార్థులు జవదాటే వారు కాదు. అలాంటి క్రమ శిక్షణ కారణంగానే విద్యార్థులు ఉత్తములుగా తీర్చిదిద్ద బడే వారు. అయితే నేడు విద్య వ్యాపా రంగా మారి పోయింది. చదువును 'కొనే' వారి సంఖ్య పెరిగి పోయింది. ఈ కారణంగానే సమాజంలో గురువుల మీద చులకన భావం కూడా పెరుగుతోంది. ఇందుకు కొంతమంది గురువుల తీరు కూడా కారణం కావచ్చు. గురువులు, విద్యార్థుల మధ్య అంతరం పెరగడం వలన క్రమశిక్షణ కూడా లోపిస్తోంది. ఇదే సంఘ విద్రోహ శక్తులు తయారు కావడానికి కారణమవుతోంది. ఇది ఎవరూ కాదనలేని సత్యం. అందుకే గురువులు విద్యార్థులకు ఏం నేర్పాలో... మానవతా వాది, అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహాం లింకన్ తన కుమారుడు చదువుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయునికి రాసిన లేఖను 'ఉపాధ్యాయ దినోత్సవం' సందర్భంగా మనం గుర్తు చేసుకుందాం. నాడు ఆయన కోరుకున్న సిద్ధాంతాలు, విలువలూ నేటికీ ఆదర్శప్రాయమే. అబ్రహాం లింకన్ ఏం రాశారంటే...."మానవులందరూ న్యాయవం తులు, సచ్ఛీలురూ కాదని అతడు నేర్చుకోవాలి. అయితే స్వార్థపర రాజకీయ నాయకులతో పాటు అంకితభావం గల నాయకులూ ఉన్నారని... దగా కోరులతో పాటు ధీరోధాత్తులైన వారు కూడా ఉన్నారని నేర్పించండి. శత్రువులు ఉన్నట్లే మిత్రులు కూడా ఉంటారని చెప్పండి. కొంత సమయం పట్టినా సరే దొరికిన ఐదు డాలర్ల కంటే సంపాదించిన ఒక్క డాలరే విలువైనదని అతనికి తెలియ చెప్పండి. పోగొట్టుకోవడాన్ని భరించ గల గాలనీ... విజయానికి సంతోషిం చాలనీ నేర్పించండి. అసూయకు దూరంగా ఉండటం... నిశ్శబ్దంగా సంతోషించడం నేర్పిం చండి. సోమరిపోతులు ఆశపోతులనే విషయం అతనికి తొందరగా తెలియచెప్పండి. వీలుంటే పుస్తకాలలోని అద్భుతాలను అతనికి వివరించండి. పచ్చటి కొండ చరియల్లో పువ్వులు వికసిం చడం తాలూకూ రహస్యాలు ఛేదించడానికి అతనికి తగిన సమయం ఇవ్వండి. మోసం చేయడం కంటే విఫలమవడంలోనే గౌరవముందని మీ బడిలో నేర్పండి. ప్రతి ఒక్కరూ తప్పని చెప్పినా సరే తన సొంత ఆలోచనల మీద విశ్వాసముంచాలని అతనికి తెలియచేయండి. ఉన్నతమైన వ్యక్తులతో ఉన్నతంగా మెలగాలనీ... దుండుగులతో కఠినంగా వ్యవహరించాలనీ నేర్పించండి. అందరూ గుంపుగా చేరినపుడు అతను కూడా వారిలో కలసి పోకుండా ఉండగలిగే శక్తిని సంపాదించుకోమనండి. ఎవరు చెప్పినా వినాలనీ... అయితే వాస్తవ దృక్పథంతో పరిశీలించిన తరువాత మాత్రమే అంగీకరించాలని నేర్పించండి. మీకు వీలయితే విచారంలో ఉన్నపుడు కూడా నవ్వుతూ ఉండగలగడం నేర్పించండి. అయితే కన్నీళ్లు పెట్టుకోవ డానికి సిగ్గుపడనక్కరలేదని చెప్పండి. తప్పులెన్నే వారిని లెక్క చేయకూడదనీ... తియ్యటి మాటలు చెప్పే వారితో జాగ్రత్తగా ఉండాలనీ తెలియచెప్పండి. శరీర ధారుడ్యాన్ని, మేధాశక్తిని ఎక్కువ వెల ఇవ్వగల వారికే అమ్ముకోవాలనీ... అయితే హృదయానికీ, ఆత్మకు మాత్రం ఎన్న టికీ వెల కట్టకూడదనీ అతనికి తెలియచేయండి. అల్లరి మూకల కేకలు చెవిన పెట్టకుండా... తన ఆలోచన సరైనదైతే నిలబడి పోరాడదామని నేర్పించండి. సున్నితంగా బోధించండి. కానీ గారాబం చేయవద్దు. కాల్చినపుడే కదా ఉక్కు గట్టి పడేది. అసహనంగా ఉండటంలో గల సాహసాన్ని గుర్తించమనండి. ధైర్య శీలికి కావాల్సిన సహనాన్ని అలవరచుకోమనండి. తన మీద తనకు అచంచలమైన విశ్వాసం కలిగి ఉండాలని బోధించండి. అపుడే అతడు మానవత్వంపై ఎన్నటికీ సడలిపోని విశ్వాసాన్ని నింపుకోగలడు".

మంచి ఉత్తీర్ణత సాధించాలి

(మొదటి పేజీ తరువాయి) నిరుపయోగంగా ఉన్న ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో డ్రైనేజీ, త్రాగు నీటి ఏర్పాట్లపై, పెండింగ్‌లో ఉన్న నాబార్డ్ నిధులతో కట్టిన మరుగు దొడ్లను వినియో గంలోకి తెచ్చేలా నిధుల అంచనాలు తయారు చేసి సమర్పించి త్వరిత గతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారికి సూచించారు. అనంతరం కిచెన్‌లో పరిసరాలు పరిశుభ్రత తక్కువగా ఉందని మెరుగుపడాలని సూచించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ఆహారం శుచిగా నాణ్యతగా రుచిగా ఉందని తెలిపారు. మెనూ పాటిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. స్టోర్ నందలి స్టాక్ పరిశీలించారు. పదవ తరగతి, ఇంటర్మీడియేట్ పిల్లలతో కలెక్టర్ ఆప్యాయంగా మాట్లాడుతూ విద్యా బోధన టీచర్లు బాగా చెబుతున్నారా అని ఆరా తీశారు. బోటని, జూవాలజీ, గణితం సబ్జెక్ట్ లపై విద్యార్థినులతో పలు అంశాలపై అడిగి తెలుసుకుని అభినందించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి అని పిల్లలకు సూచిస్తూ, చురుకుగా ఉండాలని, చదువుపై శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు సూచిస్తూ పిల్లలకు సబ్జెక్ట్ పై గ్రూప్ స్టడీస్ పెట్టాలని, టెన్త్, ఇంటర్ పిల్లలకు కెరీర్ గైడెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం మున్సిపాలిటీ నుండి రక్షిత త్రాగు నీరు అందుతుందని, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, డ్రైనేజీ అంశాలు త్వరిత గతిన పరిష్కరిస్తామని, దీని కొరకు అధికారులకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించామని అన్నారు. అనంతరం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. గురుకుల పాఠశాల ప్రాంగణంలో మొక్కను కలెక్టర్ నాటా రు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రేచల్ వాణి సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయ డిఎఓ రవి కుమార్, పీడిటి పవన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి) అలాగే తెలుగు గంగ కెనాల్ నీరు తిరుపతి పట్టణానికి అందించే ఆఫ్ టేక్ పాయింట్ ను, కోకో కోలా కంపెనీ కి నీరు అందించేందుకు చేపడుతున్న ఆఫ్ టేక్ పాయింట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీకాళహస్తి రవి శంకర్ రెడ్డి, డీఈ ఆదినారాయణ, తాసిల్దర్ దస్తగిరయ్య తదితరులు పాల్గొన్నారు.

పీడి యాక్టులు నమోదు

(మొదటి పేజీ తరువాయి) మత విద్వేషాల కు పాల్పడే వారు. రెచ్చ గొట్టే వారిలో కేసుల్లో ఉన్న వాళ్లైతే పీడి యాక్టు పెట్టి సంవత్సరం శిక్ష పడేలా చేస్తామన్నారు. అంతేకాక ప్రాంత బహిష్కరణ చేస్తామన్నారు. వినాయక చవితి పండుగ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తో కలసి పండుగ సజావుగా జరిగేలా చేసేందుకు ఇక్కడే ఉండి పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మండలంలో 144 సెక్షన్ ను రేపటి వరకు కొనసాగిస్తున్నామని పరిస్థితి బట్టి సడలింపు ఉంటుందని తెలిపారు.

ఉత్తమ గురువులు వీరే...!

(మొదటి పేజీ తరువాయి) పి. విజయ (పద్మావతిపురం)... చంద్రగిరి మండలంలో బి.రామమూర్తి (జడ్పీహెచ్ఎస్, నరసింగాపురం), డాక్టర్ ఏ.భారతమ్మ (జడ్పీహెచ్ఎస్, ఏ.రంగంపేట), వి.లావణ్యలత (బాలికల ఉన్నత పాఠశాల, చంద్రగిరి), బి.మల్లీశ్వరి (ఎంపీపీఎస్, మొండికాల్వ)... చిల్లకూరులో పి.శ్రీనివాసులు (జడ్పీహెచ్ఎస్, చిల్లకూరు)... చిన్నగొట్టిగల్లులో జి.తారకనాథ్ (ఎంపీపీఎస్, చినిగేపల్లె)...డక్కిలిలో టి.జ్యోతి (ఎంపీపీఎస్, నాగవోలు)... దొరవారిసత్రంలో వి.శ్రీనివాసులు (ఎంపీపీఎస్, తల్లంపాడు)... గూడూరులో కె.శివకళ (ఎంపీపీఎస్, అయ్యవారిపాళెం)... కేవీబీపురంలో మోహన్ బాబు (జడ్పీహెచ్ఎస్, రాగిగుంట)...కోటలో ఎల్. మంజుల (ఎంపీపీఎస్, తిమ్మనాయుడుపాళెం)... నాగలాపురంలో ఏ.వేంకటేశ్వర్లు (ఎంపీపీఎస్, వెంబాకం)...నాయుడుపేటలో మధుసూదన్ (జడ్పీహెచ్ఎస్, అన్నమేడు), ఎండీ షఫీవుల్లా (జడ్పీహెచ్ఎస్, అన్నమేడు), కె.సుబ్బారావు (జడ్పీహెచ్ఎస్, నాయుడుపేట), ఏ.శంకరయ్య (ఎంపీపీఎస్, మార్లపల్లె)... నారాయణవనంలో కె.బాలకృష్ణారెడ్డి (జడ్పీహెచ్ఎస్, పాలమంగళం), బి.వలీ (జడ్పీహెచ్ఎస్, అరణ్యంకండ్రిగ), కేవీ శ్యామలత (బాలికల ఉన్నత పాఠశాల, నారాయణవనం), ఎన్. రమేష్ (ఎంపీయూపీఎస్, కొండలచెరువు)...ఓజిలిలో జె.శ్రీనివాసులు (జడ్పీహెచ్ఎస్, చిల్లమానుచేను)... పాకాలలో కె.శ్రీరంజని (ఎంపీపీఎస్, ఇరంగారిపల్లి), పి.రుతుపావని (ఎంపీపీఎస్, నేలదానిపల్లి), డి.బాలసుబ్రహ్మణ్యం (ఎంపీపీఎస్, పాకాల)... పెళ్లకూరులో జెడ్డా ధోరతి వయోలా (ఎంపీయూ పీఎస్, కనూరురాజుపాళెం), వి.బాలసుబ్రహ్మణ్యం (ఎంపీపీఎస్, ఎదపూడి)... పిచ్చాటూరులో వి.గిరిప్రకాశ్ (జడ్పీహెచ్ఎస్, పిచ్చాటూరు), ఎం.రమేష్ బాబు (జడ్పీహెచ్ఎస్, పిచ్చాటూరు), ఎం.మదన ముసయార్ (ఎంపీపీఎస్, పిచ్చాటూరు)... పుత్తూరులో పీఎస్ సుబ్బరాయన్ (జడ్పీజీహెచ్ఎస్, గోపాలకృష్ణాపురం), భువనేశ్వరి (జడ్పీహెచ్ఎస్, పుత్తూరు), ఎం.గోపి (జడ్పీహెచ్ ఎస్, జీకేపురం), బి.హరినాథ్ (ఎంపీయూపీఎస్, ఎగువ కంకంపాళెం), ఏ.గోపికృష్ణ (జడ్పీహెచ్ఎస్, గొల్లపల్లె), ఏ.కేశవులు (ఎంపీపీఎస్, బొజ్జనాథం)... రామచంద్రాపురంలో సి.రమేష్ యాదవ్ (జడ్పీహెచ్ఎస్, పరమాల), పిసుగుణ (ఎంపీపీఎస్, ఎన్ఆర్ కమ్మపల్లి)... రేణిగుంటలో జె.లక్ష్మీదేవసేన (ఎంపీపీఎస్, ఇందిరానగర్), ఎస్ కే బావాజాన్ (జడ్పీహెచ్ఎస్, తారకరమనగర్)... సత్యవేడులో పి.ప్రేమకుమార్ (జడ్పీహెచ్ఎస్, పూదు కుప్పం)... శ్రీకాళహస్తిలో జి.కృష్ణయ్య (జడ్పీహెచ్ఎస్, తొండమనాడు), కె.వెంకటాద్రి (ఎస్ఎస్ బీ ఎంపీఎల్ హెచ్ఎస్), డి.నరసింహయ్య (జడ్పీహెచ్ఎస్, ముచ్చివోలు), జీపీ చలం (జడ్పీహెచ్ఎస్, వేడాం)... సూళ్లూరుపేటలో ఎం.చంద్రజిత్ యాదవ్ (జడ్పీహెచ్ఎస్, కోట పోలూరు)... తొట్టంబేడులో కె.మునీశ్వరరెడ్డి (జడ్పీహెచ్ఎస్, గుండేలిగుంట)... తిరుపతి అర్బన్ లో ఎస్.మురళిమోహన్ ప్రసాద్ (జడ్పీహెచ్ఎస్, ఎస్ఎన్ పురం), పి.మురళీకృష్ణయ్య (పురపాలక ప్రాథమిక పాఠశాల, ఎస్వీయూ క్యాంపస్), జి.దేవరాజులు నాయుడు (ఎంసీపీ పాఠశాల, గాంధీనగర్ (డి.నిర్మల (ఎంపీపీ పాఠశాల, సత్యనారాయణపురం)... తిరుపతి రూరల్ లో డి.ప్రశాంతి (జడ్పీహెచ్ఎస్, తిరుచానూరు), కె.నాగేశ్వరయ్య (జడ్పీహెచ్ఎస్, దుర్గసముద్రం), కె.జానకిరామ మందడి (జడ్పీహెచ్ఎస్, మల్లంగుంట), బి.నాగమల్లీశ్వరి (జడ్పీహెచ్ఎస్,పెరుమాళ్లనపల్లి)... వడమాలపేటలో ఎం.రవిశేఖర్ రెడ్డి (జడ్పీహెచ్ఎస్, తడుకు), ఎం,మధుసూద నరాజు (ఎంపీపీఎస్, పాపానాయుడుపేట)... వాకాడులో డి.మాల్యాద్రి (ఎంపీపీఎస్, దుగ్గరాజుపట్నం). ఐ.మాలిని (ఎంపీపీఎస్, వెంకటరెడ్డిపాళెం)... వరదయ్యపాళెంలో మాధవయ్య (జడ్పీహెచ్ఎస్, సంతవేలూరు), బి.మురళికృష్ణ (జడ్పీహెచ్ఎస్, బత్తలవల్లం)... వెంకటగిరిలో బి.సత్యనారాయణ (ఎంపీపీఎస్, పరవోలు), ఆర్. సాయిరాం (ఎంపీపీఎస్, మూగళ్లగుంట)...యత్రావారిపాళెంలో సి.అమరనాథ్ (జడ్పీహెచ్ఎస్, యత్రావారిపాళెం), పి.రాజగోపాల్ (ఎంపీపీఎస్, బిజ్జేపల్లె)ను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు.

అత్యున్నత వైద్యప్రమాణాలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : బర్డ్ ఆసుపత్రిలో అత్యున్నత వైద్య ప్రమాణాలు అమలవుతున్నాయని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి ఆర్థోపెడిక్స్ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులు ఇక్కడికి విచ్చేసి మెరుగైన చికిత్సలు పొందా లని టీటీడీ ఈవో ఈవో జె.శ్యామలరావు చెప్పారు. బుధవారం ఈవో, అధికారులతో కలిసి బర్డ్ ఆసుపత్రిని సందర్శిం చారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, బర్డ్ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు చెప్పారు. రోగులకు ఓపి, ఆపరేషన్లు, కృత్రిమ అవయవాల అమరిక వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోకీలు మార్పిడి, తుంటి మార్పిడికి సంబంధించి బర్డ్ ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నా యన్నారు.అనంతరం బర్డ్ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు అందుతున్న సదుపాయాలు, వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అత్యవసర వార్డు, జనరల్ వార్డు, ఎక్సరే, స్కానింగ్, ఓపి వార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, అన్నప్రసాదాల నాణ్యత గురించి రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోగులు టిటిడి అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు బర్డ్ వైద్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వారా బర్డ్ లో అందిస్తున్న వైద్య సేవలను ఈవోకు వివరించారు. తర్వాత బర్డ్ డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, డాక్టర్లు, సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

- జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు:మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి పిలుపునిచ్చారు. బుధవారం జేసి తన ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి తరఫున తయారు చేసిన మట్టి గణపతికి జై పర్యావరణ రక్షణకు సై పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారు చేసిన గణపతిని పూజించాలన్నారు. మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా మనమందరం సమిష్టిగా కృషి చేయాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి వినాయకుని విగ్రహాలను పూజించాలన్నారు. కృత్రిమ గా లభించే ప్లాస్టర్ ఆఫ్ పారీస్ లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన పర్యావరణానికి హానికరమని, హానికర రసాయణాలతో తయారు చేసిన గణపతిని నిమార్జనం చేయడం వలన జలవనరులు కాలుష్యానికి గురికావడం జరుగుతుందని, వీటి వలన జల వనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవనం పై ప్రభావం కలుగుతుందన్నారు. ఆ నీటిని మనం వినియోగించడం ద్వారా ఊపిరితిత్తులతో పాటు చర్మ, రక్త, కంటి సంబంధిత వ్యాధులు, ఇతర సమస్యలు వస్తాయన్నారు. విగ్రహాల తయారీకి సహజ సిద్ధమైన రంగులను, ప్రకృతి తో తయారయ్యే పత్తి , నారా వంటి పదార్థాలను వినియోగించుకోవాలని సూచించారు. పండుగ నాడు లౌడ్ స్పీకర్ లను వినియోగించి ధ్వని కాలుష్యం కలిగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ అశోక్ కుమార్,ఏ ఈ మధన్ మోహన్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి భక్తులకు మరింత రుచికరమైన లడ్డూ ప్రసాదాలు

నాణ్యమైన ఆవు నెయ్యి కొనుగోలు: టీటీడీ ఈవో జె.శ్యామలరావు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీవారి భక్తులకు మరింత రుచి కరమైన లడ్డూ ప్రసాదాలు అందించేందుకు నాణ్యమైన ఆవు నెయ్యి కొనుగోలు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు చెప్పారు. తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ గోడౌన్ వద్ద బెంగుళూరుకు చెందిన కర్ణాటక కోపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ నుండి కొనుగోలు చేసిన నెయ్యి లారీ తిరుపతి నుండి తిరుమలకు బయలుదేరింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్ర మంలో ఈవో జె.శ్యామలరావు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, లడ్డూ నాణ్య తపై ప్రత్యేక దృష్టి పెట్టామని, నాణ్యమైన నెయ్యి ద్వారా లడ్డూ నాణ్యత పెరుగుతుందని నిపుణులు తెలిపారన్నారు. గతంలో నెయ్యి సరఫరాదారులు నాణ్యత, రుచి, వాసన లేని ఆవు నెయ్యి సరఫరా చేశారన్నారు. టీటీడీలో నెయ్యి నాణ్యత పరిశీలించేందుకు సరైన ల్యాబరెటరీ లేదని, ప్రయివేటు ల్యాబరెటరీ సౌకర్యం ఉన్న పరిశీలించలే దన్నారు. టీటీడీలో నూతనంగా అత్యాధునిక ల్యాబరె టరీ ఏర్పాటు చేస్తు నట్లు తెలిపారు. ఇందులోని సిబందికి మైసూర్ లో శిక్షణ ఇస్తున్నా మన్నారు. నాణ్యమైన నెయ్యి కొనుగోలు కు సంబంధించి నలుగురు ప్రముఖ డైరీ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఎన్ డిఆర్‌ఏ విశ్రాంత ఆచా ర్యులు డా.సురేంద్రనాథ్, హైదరాబాద్ కు చెందిన డా.విజయ భాస్కర్ రెడ్డి, ప్రొ.స్వర్ణ లత, బెంగుళూరుకు చెందిన డా.మ హదేవన్ ఉన్నారన్నారు. ఇంకా డెయిరీలు కావాల్సిన రుచిని పొందడానికి వెన్నను 120 డిగ్రీలు సెంటిగ్రేడ్ లో 2 - 5 నిమిషాలు వేడి చేయాలని చెప్పారు. కర్నాటక కోపరేటివ్ మిల్క్ ప్రొడెక్ట్ (నందిని నెయ్యి) ని ఆమోదించి, నేరుగా కంపెనీ నుండి నెయ్యిని కొనుగోలు చేస్తున్నట్లు ఈవో వివరించారు. భక్తుల విజ్ఞప్తి మేరకు టీటీడీ స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాలలో కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాలను విక్రయిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా టీటీడీ స్థానికాలయాలైన తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం, శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయం, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదం డరామ స్వామివారి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ లోని హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్, అమరావతి, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాలలో, బెంగుళూరు, వేలూరులలోని సమాచార కేంద్రాలలో సెప్టెంబర్ 2వ తేదీ 50 వేలు, సెప్టెంబర్ 3వ తేదీ 13 వేలు సెప్టెంబర్ 4వ తేదీ 9,500 లడ్డూలు విక్రయించినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓ గౌతమి, సివిఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో పద్మావతి, నందిని డైరీ లైజనింగ్ ఆఫీసర్ మల్లికార్జున్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో "జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హై బయాజ్'

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లో 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హి బయాజ్' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ప్రచారాన్ని ఉద్దేశించి, ఎలిజబెత్ వెంకటరామన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ - మార్కెటింగ్, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ మాట్లాడుతూ "కస్టమర్‌లతో మా పరస్పర చర్యల ద్వారా, కస్టమర్‌లు తమ వివిధ ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్‌లను సాధారణ క్రెడిట్ రూపంలో ఉపయోగించడాన్ని మేము గమనించామన్నారు. అవసరాన్ని బట్టి బంగారాన్ని తాకట్టు పెట్టడం, రీడీమ్ చేయడం వంటివి జరుగుతున్నాయన్నారు. ఈ ఫీచర్ చాలా కీలకమైనది, ముఖ్యంగా హాలిడే సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఇది చాలా సహాయకారిగా ఉంటుందన్నారు"గోల్డ్ లోన్‌ల కోసం దరఖాస్తు చేసుకునే కస్టమర్‌లు 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హి బయాజ్' కార్యక్రమం కింద గోల్డ్ లోన్‌లు సరసమైన వడ్డీ రేట్లతో గరిష్టంగా 12 నెలల కాలవ్యవధిని అందిస్తాయన్నారు.శ్రీరామ్ ఫైనాన్స్, 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హి బయాజ్' కార్యక్రమాన్నిప్రోత్సహించడంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ మరియు మహారాష్ట్ర అంతటా టివి, డిజిటల్ ఛానెల్‌లు , సినిమా హాళ్లను కవర్ చేస్తూ సమగ్ర బహుభాషా ప్రకటనల ప్రచారాన్ని ప్రారంభించిందన్నారు.

ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ శాఖ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి: భారతదేశపు బ్యాంకేతర ఆర్థిక రంగం (ఎన్‌బిఎఫ్‌సి)లోప్రముఖసంస్థ అయినఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ వాషి, నవీ ముంబైలో తమ వెయ్యివ శాఖను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. ల్యాండ్‌మార్క్ వంటి ఈ సంఘటన వలన దేశంలో తమ ప్రాభవాన్ని విస్తరించడం, వ్యాప్తి తక్కువగా ఉన్న మార్కెట్లకు కూడా ఆర్థిక సేవలను అందించాలన్న దృఢనిశ్చయాన్ని కి గుర్తుగా ఒక ప్రత్యేక కవర్ ని, మై స్టాంప్‌ని విడుదల చేయడానికి ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ ఇండియా పోస్ట్ తో చేతులు కలిపిందనీ ఆ సంస్థ ఏపీ ప్రతినిధి చెప్పారు. ఈ అధికారిక విడుదల ఉత్సవ సభను, ముంబై లోని జపాన్ కాన్సులేట్ జనరల్ నుండి కాన్సుల్ జనరల్ యాగి కోజి, మహారాష్ట్ర సర్కిల్ తపాలా సేవల (హెచ్‌క్యూ) నిర్దేశకులు అభిజిత్ బన్సోడేలతోబాటు, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ ఎడి శాంతను మిత్రా పాల్గొన్నారు. 1000 వ శాఖను ప్రారంభించడం, అతి పెద్దదైన, వైవిధ్యభరితమైన భారతీయ మార్కెట్లో లోతుగా విస్తరించడం పట్లఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ యొక్క వ్యూహాత్మక దృష్టికోణానికి చిహ్నంగా నిలిచిందన్నారు. 2007 లో ప్రారంభమైనప్పటినుండి, అభివృద్ధిపథంలో ఏకరీతిన ముందడుగు వేస్తున్న ఈ కంపెనీ, ప్రస్తుతం 670 పట్టణాలలోనూ, 70,000 గ్రామాల్లోనూ 23,000 మంది ఉద్యోగుల కార్మికశక్తి తోడ్పాటుతో పని చేస్తోందన్నారు. గడచిన రెండేళ్లలో, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ దాదాపు 300 శాఖలను ప్రారంభించిందని, వీటిలో గణనీయంగా 95 శాతం శాఖలు రెండో శ్రేణి పట్టణాలు, అర్థ-గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు అయ్యాయన్నారు. ఇలా వ్యాపించడం, భారతదేశపు వైవిధ్యభరితమైన ప్రజానీకానికి క్రెడిట్ ప్రాప్తిని అందుబాటులోకి తేవాలని, వారు ఆర్థికంగాస్వతంత్రులయ్యేలా సశక్తీకరించాలన్న లక్ష్యం అని చెప్పారు.

మెగాఉద్యోగమేల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ పాలిటె క్నికల్ కళాశాల ప్రాంగ ణంలో సెప్టెంబర్ ఆరవ తేదీన నిర్వహించనున్న మెగా ఉద్యోగ మేలకు సంబంధించిన పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం బుధవారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్,సిడాప్,డిఆర్డిఏ సంయుక్తంగా మెగా ఉద్యోగమేళాను నిర్వహించనున్నాయి. పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణంలో సెప్టెంబర్ ఆరవ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటలకు ఉద్యోగమేల ప్రారంభమవుతుందని నైపుణ అభివృద్ధి సంస్థ అధికారులు పేర్కొ న్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ చదువుకుని నిరుద్యోగులైన యువతి యువకులందరికి ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ ఆశయం అన్నారు. ఇందులో భాగంగానే వారి వారి అర్హత బట్టి నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ కేంద్రాల్లో నైపుణ్యం శిక్షణ ఇస్తున్నామన్నారు. ఉద్యోగ మేళాలో శ్రీసిటీ, చెన్నై లోని 10 బహుళ జాతీయ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటా రన్నారు. దాదాపు 500 పైగా ఉద్యోగాల కోసం ఇంట ర్వ్యూ లు జరుగు తుందని జిల్లా నైపు ణ్యాభివృద్ధి అభివృద్ధి అధికారి లోకనాథం చెప్పారు. పదవ తరగతి ,ఇంటర్మీడియట్,ఐటిఐ, డిప్లమా ఏదైనా డిగ్రీలో పీజీ ఉత్తీర్ణత అయిన యువతియువకులుఈ మెగాజాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విద్యుత్ సమస్యలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం బోనుపల్లి సబ్ స్టేషన్ లో బుధవారం విద్యుత్ సమస్యలపై ఆ శాఖ ఏఈ బాలాజీ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో 11 కేవీ ఫీడర్లు విద్యుత్ అంతరాయానికి గల కారణాలు... వాటి నివారణ చర్యల గురించి తెలియజేశారు. విద్యుత్ ప్రమాదాల పట్ల రైతుల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ శాఖ అంతరాయాలకు సంబంధించి రైతులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రైతులు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోనుపల్లి లైన్ మ్యాన్ నాగరాజు, సచివాలయం లైన్ మ్యాన్ శ్రీనివాసులు, సబ్ స్టేషన్ సిబ్బంది భరత్ కుమార్, రమేష్, సురేష్, రైతులు మనోహర్ రెడ్డి, చిన్న నాయుడు, ప్రభాకర్ నాయుడు, పండు, మణి, పాపయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే హెచ్ఐవి అంతం

విశాలాంధ్ర - యర్రావారిపాళ్యం: "మీకు తెలుసా" హెచ్ఐవి అవగాహన సదస్సులో భాగంగా బుధవారం నెరబైలు బస్టాండ్‌లో సిసి చంద్రకళ ఆధ్వర్యంలో కోర్ సంస్థ ఎన్జీవో వాళ్ళు ఈ సదస్సుని నిర్వహించారు. కోర్ సంస్థ ప్రతి నిధి తులసి మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, హెచ్ ఐవి బారిన ఎవరూ పడకూడదని, హెచ్ఐవి రాకుండా ఉండాలంటే కండోమ్ తప్పనిసరి అని అన్నారు. ఎల్‌టి గౌరీ మాట్లాడుతూ హెచ్ఐవి పరీక్ష చేయించుకుంటేనే హెచ్ఐవి ఉందా లేదా అని తెలుస్తుంది కావున ప్రతి ఒక్కరు హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని అలాగే హెచ్ఐవి ఎలా వస్తుంది, హెచ్ఐవి సింటమ్స్ ఏంటి, హెచ్ఐవి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్ సంస్థ ప్రతినిధి తులసి, విజయలక్ష్మి, సిసి చంద్రకళ, ఎల్ టి గౌరీ, సంఘమిత్ర శైలజ, సరస్వతి ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహణ

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: మండలంలో ప్రతి బుధవారం భవిత సెంటర్ లో ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించబడుతుందని ఫిజియోథె రపిస్ట్ దీప్తి తెలియజేశారు. ఇంటలె క్చువల్ డిసబిలిటీ ,సెరిబ్రల్ పల్సీ,లోకోమోటర్ డిసబిలిటీ ఉన్న పిల్లలకు థెరపీ అందిస్తున్నట్లు ఎంఈఓ శ్రీ బాలసుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులనుకోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టి టీచర్లు పాల్గొన్నారు

రేపు డయల్ యువర్ ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : డయల్ యువర్ ఈవో కార్యక్రమం సెప్టెంబరు 6వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2 నుండి 2.50 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టిటిడి ఈవో జె.శ్యామలరావు గారికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా కందాటి మునీశ్వరరెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తు కందాటి మునీశ్వర రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఈయన తిరుపతిలో జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవంలో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోనున్నారు. మునీశ్వరరెడ్డి 24ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులకు, వెనుక బడిన తరగతుల వర్గాల పిల్లలను చేరదీసి ఉత్తమ బోధన, కెరీర్ గైడెన్స్ ఇచ్చారు. ఈయన వద్ద చదువుకున్న వారు ఎంతో మంది మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారు. గుండేలిగుంట పాఠశాలలో నాలుగేళ్లుగా గణితంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంలో ఎంతో పట్టుదల, ఓర్పు ఈయన ప్రదర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న పిల్లలకు చేదోడుగా ఉంటూ వారి సక్రమమైన పెరుగుదల లో భాగస్వామిగా ఉన్నారు. కొత్తగా ఎన్నికయిన విద్యా కమిటీచే ప్రతి విద్యార్థికి జామెట్రీ బాక్సులు ఇప్పించడం ,పిల్లలకు అవసరమైన స్టేషనరీని విద్యార్థులకు అందుబాటులో ఉంచడం ద్వారా వారికి లోటును తీరుస్తున్నారు. ప్రతి రోజు ఐదు గంటల వరకు పాఠశాలలోనే అదనపు తరగతులు నిర్వహి స్తున్నారు. వేసవి సెలవులు, వారాంతపు సెలవుల్లో ఆటవిడుపు పద్దతిలో ప్లే వే మెథడ్ లో విద్యార్థులను పాఠశాలతో అను బంధాన్ని ఏర్పరిచేందుకు ప్రయత్ని స్తున్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులు మొదటి తరం పదవ తరగతి పరీక్షలు రాసేవారు కావడం... వారి తల్లి దండ్రులు చాలా వరకు పది వరకు చదివి ఉండక పోవడంతో పాఠశాలతో పాటు ఇంటి వద్ద కూడా విద్యా వాతావరణం ఉండేలా నిరం తరం విద్యార్థుల తల్లి దండ్రులతో వాట్సప్ గ్రూపుల ద్వారా, ఫోన్ సంభా షణల ద్వారా సంప్ర దింపులు చేస్తూ విద్యా వాతావరణాన్ని కొనసాగిం చేందుకు కృషి చేస్తున్నారు. పేరెంట్స్ టీచర్ అసోసియేషన్ లో చురుగ్గా వ్యవహరిస్తూ ..,సామాజిక బాధ్యతగా తల్లిదండ్రులతో సత్సం బంధాలు కొనసాగిస్తూ., విద్యార్థుల విద్యాభివృద్ధికి పాఠశాల సిబ్బంది సహాయం జట్టుగా కృషి చేస్తున్నారు. కాగా మునీశ్వరరెడ్డి జిల్లాఉత్తమఉపాధ్యాయుడుగాఎంపికైనందుకు పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

సాగులో సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రైతులు పంట సాగులో మెలకువలు, సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి వనిత చెప్పారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు సేవ కేంద్రం మరియు మొండివెంకనపల్లి గ్రామం నందు మేలైన యాజమాన్య పద్ధతులు,పొలంబడి నిర్వహించారు. ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ కార్యక్రమం కింద రైతులకు శిక్షణా తరగతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు శ్రీ పరమేశ్వర రైతు సహకార సంఘం వెదురుకుప్పం మండలం మరియు రియల్ రైతు సహకార సంఘం వారు పాల్గొనడం జరిగింది.

ముప్పాళ్ల రమేష్ బాబు సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పూర్వ కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు సేవలు ఆదర్శనీయమని పలువురు కొనియాడారు. ముప్పాళ్ల రమేష్ బాబు ఇటీవల పొన్నూరు పురపాలక సంఘం కమిషనరుగా బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తికి చెందిన పలువురు బుధవారం ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముప్పాళ్ల రమేష్ బాబు పేదలకు సేవ చేయడంలో ముందు ఉంటారన్నారు. పురపాలక సంఘంలో ఏ సమస్య వచ్చినా సానుకూలంగా స్పందించి పరిష్కరించే వారన్నారు. రమేష్ బాబు హయాంలో శ్రీకాళహస్తి పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈయన పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించే వారన్నారు. పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా పక్కా ప్రణాళికతో రమేష్ బాబు ముందుకు పోయేవారన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వేళ భక్తులకు రమేష్ బాబు అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆయన బదిలీపై వెళ్లడం ఎంతో బాధ కలిగిస్తోందని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దెల హరి, కలవగుంట భరత్ రెడ్డి, జ్యోతిరావు, చంద్రమౌళి, పఠాన్ ఫరీద్, చంద్రబాబు, రమణారెడ్డి, రమేష్, వంశీ, తింబ, మగదీప్, వినోద్, ఇమ్రాన్, చిట్టిబాబు, బాలాజీ, వెంకటరావు, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో యాన్యువల్ స్పోర్ట్స్‌డే వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: స్థానిక శ్రీరాం నగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో యాన్యువల్ స్పోర్ట్స్‌డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.రూపాదేవి మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులు క్రీడలపైన ఆశక్తి, పట్టుదల కలిగి ఉండాలని తెలిపారు. నేషనల్ స్పోర్ట్స్‌డే సందర్భంగా ఆగస్టు 29 నుంచి విద్యార్థులకు వారం రోజులపాటు రకరకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఎస్‌పి నరసింహమూర్తి చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికేట్స్ అందించారు. అనంతరం డిఎస్‌పి సైబర్ క్రైమ్, డ్రగ్స్, రోడ్ ప్రమాదాలు, ఉమెన్ ఎగైనెస్ట్ విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. జాతీయ జెండా, స్పోర్ట్స్ జెండా, స్కూల్ జెండాలను ఎగురవేసి, క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం పాఠశాల కెప్టెన్ క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఏజిఎం సురేష్ మాట్లాడుతూ చైతన్య పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు కూడా అత్యంత ప్రాముఖ్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బాలాజీ, డీన్ సుబ్రమణ్యం, ఇన్చార్జులు థామస్, త్రివేణి, కల్పన, పిఇటి మేఘన, హౌస్ మాస్టర్స్, ఏఓ తదితరులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-చిత్తూరు: ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించు కోవాలని చిత్తూరు ఆర్‌డిఓ చిన్నయ్య తెలిపారు. బుధవారం ఆర్‌డిఓ కార్యాలయంలో చిత్తూరు ఆర్‌డిఓ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ పై పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక చవితి పండుగ నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లకు సంబంధించి వినతి పత్రాన్ని ఆర్‌డిఓకు అందించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కట్టమంచి చెరువు నందు మాత్రమే చేయవలసి ఉంటుందని, చెరువు వద్ద సరిపడా బారికేట్లు, ఫోకస్ లైట్లు ఏర్పాటు చేయాల్సినదిగా, భక్తులకు త్రాగు నీరు సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ నిర్వహణలో భాగంగా మొదటి రోజు నుండి మూడు పెద్ద క్రేన్లను ఏర్పాటు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలందరూ ఎంతో సంతోషముగా వినాయక చవితి జరుపుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ ఆఫీస్ ఏఓ రమేష్ రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ హమీద్,పోలీస్ అధికారులు చిత్తూరు వన్ టౌన్ సిఐ జయరామయ్య, వెస్ట్ సర్కిల్ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్ఐ ధరణిధర్, కమిటీ సభ్యులు అట్లూరి శ్రీనివాసులు, సునీల్ కుమార్, కరుణకుమార్, గొల్ల హరిప్రసాద్ చౌదరి, జ్యోతి బాబు, జయచంద్ర కిషోర్, వెంకటేష్, మధుసూదన్ రామభద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ దాష్టికం

ఫీజు కట్టలేదని ఎల్కేజీ విద్యార్థిని బుక్స్‌తో సహా బయట తరిమేసిన వైనం

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణంలోని గుడియాత్తం రోడ్డు నందు ఉన్నటువంటి శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బుధవారం ప్రభాకర్ కుమార్తె కుమారుడు ఎల్కేజీ, ఫస్ట్ స్టాండర్డ్ చదువుతున్నారు. అకడమిక్ ఫీజు చెల్లించలేదని కారణం చేత బుక్స్‌తో సహ చిన్న పాప బాబును దయా దాక్షిణ్యాలు లేకుండా బయటకు గెంటేశారు. యాజమాన్యంకు తమ భాధను, పరిస్థితిని చెప్పి బ్రతి మాలిన కూడా పట్టించు కోలేదు. దీంతో విద్యార్థిని తండ్రి ప్రభాకర్ మీడియాను ఆశ్రయించారు. ఆయన మాట్లాడుతూ.. నేను నా భార్య ఇద్దరం డీఎస్సీకి ప్రిపేర్ అవుతున్నాము. ఎక్కడా జాబ్స్ కి వెళ్లడం లేదు ఆరు నెలలు తర్వాత మొత్తం ఒకేసారి పే చేస్తామని ఈ విషయాన్ని స్కూలు ప్రిన్సిపల్ దృష్టికి కూడా తీసుకెళ్లాము. అందుకు ఆయన ఒప్పుకున్నారు. ఇంకా నాలుగు నెలల సమయం ఉండగానే మా పిల్లలను బయటకు గెంటేశారు. ఈ నెలలో అమౌంట్ రావాల్సి ఉంది వచ్చిన వెంటనే ఫీజు చెల్లిస్తానని చెప్పినా వినకుండా, మాకు విద్యార్థుల భవిష్యత్తు కన్నా ఫీజులే ముఖ్యం అంటూ చైతన్య స్కూల్ మేనేజ్మెంట్ తెలిపారని వాపోయారు. ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నారని చిన్న పాపబాబును బయటకు బుక్స్ తో సహ గెంటేయడం ఎంతవరకు న్యాయమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు పట్టించుకుని న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ సంఘటనపై జడ్పీ చైర్మన్, డిఇఓ, ఎంఈఓ స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని కళాశాల యాజమాన్యం పై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని హోలీ క్రాస్ జంక్షన్ వద్ద బుధవారం వినుకొండ నుండి తమిళనాడుకి అక్రమంగా తరలిస్తున్న 350 బస్తాల రేషన్ బియ్యాన్ని సూళ్లూరుపేట సబ్ ఇన్‌స్పెక్టర్ వేటూరి బ్రహ్మనాయుడు తన సిబ్బందితో కాపుకాసి లారీని పట్టుకున్నారు. లారీ డ్రైవర్ని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బ్రహ్మనాయుడు తెలిపారు.

పవన్ కళ్యాణ్ అభిమానులచే బీరువా వితరణ

విశాలాంధ్ర-తడ: మండల పరిధిలోని కొండూరు పంచాయతీ సుందరపురం పవన్ కళ్యాణ్ అభిమానులు సుందరపురం ప్రాథమిక పాఠశాలకు బీరువా వితరణ చేశారు . పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు బీరువాను భహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అనురాధ, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం సభ్యులు రెడతొట్టి వెంకటరమణ, పిచ్చేరి భాస్కర్ తొప్పాని బాబు, పిచ్చేరి నిస్వంత్, పిచ్చేరి నాని, హేమంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇఎస్ఐ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగరం, స్థానిక రామానుజ సర్కిల్లోని బ్లిస్ హోటల్‌లో పనిచేసే కార్మికులు, సిబ్బంది కోసం బుధవారం ఈఎస్ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈఎస్ఐ కార్పొరేషన్ సంస్థ సూచనల మేరకు ఆ సంస్థ లో పనిచేసే లబ్ధిదారులకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మెడికల్ క్యాంపు ఇంచార్జి డాక్టర్ కె.బాలాజీ, ఇతర డాక్టర్లు సంతోష్ నాయక్, చందన, ఉపేంద్ర కుమార్, ఆస్టిన్ రాజు, హెడ్‌నర్స్ పి.సరస్వతమ్మ, వైద్య సిబ్బంది హేమలత, ప్రేమ, శ్రీకాంత్, విజయన్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించండి

కాణిపాకం ఆలయ ఈవో గురు ప్రసాద్

విశాలాంధ్ర-చిత్తూరు: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆలయ ఈవో గురు ప్రసాద్ తెలిపారు. ఈనెల ఏడో తేదీ నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలపై బుధవారం కార్యనిర్వాహణధికారి కార్యాలయం మీటింగ్ హాల్ నందు దేవస్థానం సిబ్బందితో బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై ఈవో సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహధికారి మాట్లాడుతూ సిబ్బంది సమన్వయంతో పని చేసి బ్రహ్మోత్సవలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బ్రహ్మోత్సవ సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులకు స్వామివారి దర్శనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా వారి వారికి నిర్వహించిన విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎస్ వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, ధనంజయ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినాయక స్వామి ఉత్సవాల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఈ నెల 7వ తేది నుండి 13వ తేది వరకు 7 రోజులపాటు జరిగే శ్రీ జ్ఞాన సిద్ధి వినాయక స్వామి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను బొజ్జల బృందమ్మ బుధవారం ఆవిష్కరించారు. శ్రీకాళహస్తి పట్టణం గాంధీ వీధిలో వెలసి ఉన్న "శ్రీ జ్ఞాన సిద్ధి వినాయక స్వామి" వారి ఆలయం చాలా కాలంగా ప్రసిద్ధి చెందినది. శ్రీ స్వామి వారికి నిత్య కైంకర్యాలతో ఆలయ పూజారి వారితో విశేష పూజలు చేస్తున్నారు. శ్రీ స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం భాద్ర పద మాసం శుక్లపక్షం సందర్భంగా వినాయక చవితి పర్వదినాన్నిపురస్కరించుకొని ఈ నెల 7వ తేదీ నుండి 13వ తేదీ వరకు 7 రోజులపాటు రంగ రంగ వైభవంగా నిర్వహించే స్వామివారి ఉత్సవాలకు స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ ఆధ్వర్యంలో ఉత్సవాల ఆహ్వాన పత్రికలను బొజ్జల బృందమ్మచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ సభ్యులు బాలు ఢిల్లీ బాబు, శ్రీ జ్ఞాన సిద్ధి వినాయక స్వామి కమిటీ సభ్యులు మైనంపాటి సుధాకర్, కోరా రాకేష్, వివేక్ గౌడ్, నవీన్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు ప్రభుత్వ వైద్యశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని ఎన్ఎస్ పేటలో ఉన్న పుంగనూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఆయన వైద్యశాలలో ఉన్న అన్ని విభాగాలలో తనిఖీ చేస్తూ రికార్డులను పరిశీలించి వైద్య సేవల గురించి ఆరా తీయడం జరిగింది. ప్రసూతి వైద్యశాలను పరిశీలించి కానుపులు కోసం వచ్చే ఏ ఒక్కరిని రెఫర్ చేయకుండా సాధ్యమైనంత వరకు ఇక్కడే కాన్పులు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించి కంటి చూపు రోగులను వైద్య సేవల పట్ల అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా వైద్యశాలలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలల జీతాలు రాలేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. వెంటనే ఇప్పించే ప్రయత్నం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యశాలలో కొన్ని సమస్యలు ఉన్నాయని త్వరలోనే వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. కొత్తగా నిర్మించిన ఆసుపత్రి భవనంలో పనులు అలాగే ఉన్నాయి వాటి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశిస్తామన్నారు. నిధుల సమస్య ఉన్నట్లు

గుర్తించడం జరిగిందని వాటిని వెంటనే విడుదల చేస్తామన్నారు. డాక్టర్ల కొరత లేకుండా అన్ని విభాగాలకు డాక్టర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. 24 గంటలు వైద్యశాలలో ఏఎన్ఎంలు డాక్టర్లు అందుబాటులో ఉండేలాగా చర్యలు చేపడతామన్నారు. ప్రతినెల వైద్యశాలను సందర్శించి లోటుపాట్లను గుర్తించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ మధుసూదనాచారి తదితరులు ఉన్నారు.

పనిలో నాణ్యతను బట్టే ఫలితాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చేసే పనిలో నాణ్యతను బట్టే ఫలితాలు ఉంటా యని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్.బి.సుధాకర్ రెడ్డి చెప్పారు. బుధవారం తిరుపతి రాస్ ప్రధాన కార్యాలయంలో ఉద్యోగులకు భగవద్గీత శ్లోకాల్లో మానసిక కోణాలపై అవగాహన కల్పించారు. సామర్థ్యం, జ్ఞానం, చురుకుదనం, నైపుణ్యం ఉన్న వారికి ఉత్తమ ఫలితాలు చేకూరుతాయని. వృత్తి నైపుణ్యాలతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఆధ్యాత్మిక వికాసం అవసరం అన్నారు. ప్రతికూల భావాలు, సామర్థ్య లోపాలు ఒత్తిళ్లకు మూలాలుగా మారుతా యన్నారు. సానుకూల దృక్పథం, సమతుల్య ఆహారం, జీవన నైపుణ్యాలు, సంతృప్తి మనో శక్తికి మూలం అన్నారు. లక్ష్యం, బాధ్యత, ఆసక్తి మానవత్వం వల్ల మనసు నిత్య నూతనంగా ఉంటుందన్నారు. ప్రాజెక్టు డైరెక్టర్ వి నాగరాజు, అధికారులు బాలాజీ రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వికాస నిపుణుడు చంద్రమౌళి, ప్రభాకర్ శెట్టి, అన్ని బ్రాంచీల ఉద్యోగులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసు కొట్టి వేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హత్యాయత్నం కేసు కొట్టివేస్తూ శ్రీకాళహస్తి అసిస్టెంటు సెషన్స్ న్యాయమూర్తి బేబీరాణి బుధవారం తీర్పు ఇచ్చారు. నిందితుల తరపున వాదించిన న్యాయవాది విప్పరపల్లి సాయిరాం కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి మండలం ఎంపేడుకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు బుక్కె లింగయ్య, అతని బంధువులు 6 మంది కలిసి అదే గ్రామానికి చెందిన వైఎస్సీపీ నేత రాజేష్ అనే వ్యక్తిని కత్తితో గాయపరచి చంపబోయారని.. అడ్డు వచ్చిన అతని వదిన కవితను కొట్టి గాయ పరచారమంటూ క్రైం నెం 47/23, సెక్షన్ 307,354,323 ఐపీసీ క్రింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసి జైలుకు కూడా పంపారు. ఈ కేసులో నిందితుల తరపున శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ప్రముఖ క్రిమినల్ డిఫెన్స్ న్యాయవాది విప్పరపల్లి సాయిరాం వాదించారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.వీరరాఘవ రెడ్డి వాదించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున సాక్షులను మొత్తం 14 మందిని విచారించారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి బేబీరాణి సాక్ష్యాధారాలను పరిశీలించిన పిదప డిఫెన్స్ న్యాయవాది విప్పరపల్లి సాయిరాం వాదనలతో ఏకీభవించారు. ప్రాసిక్యూషన్ వారు నిందితులుగా పేర్కొన్న ఏడుగురిపై నేరం రుజువు చేయడంలో విఫలం చెందటంతో నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ ఆమె తీర్పు ఇచ్చారు.

హెన్రీ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి రోజా

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: రాష్ట్ర మంత్రి ఆర్.కె. రోజా పుత్తూరు మున్సిపాలిటీ గేట్ పుత్తూరులో రిటైర్డ్ ఎంఈఓ హెన్రీ భాస్కర్ కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శిం చారు. రిటైర్డ్ ఎంఈఓ హెన్రీ భాస్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. పుత్తూరు విద్యా శాఖాధికారిగా రిటైర్డ్ ఎంఈఓ హెన్రీ భాస్కర్ సేవలను కొనియాడారు. రిటైర్డ్ ఎంఈఓ హెన్రీ భాస్కర్ కుటుంబానికి అండగా ఉంటామని మాజీ మంత్రి ఆర్.కె రోజా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ చైర్మన్ హరి కౌన్సిలర్ జయప్రకాష్ ఉమామహేశ్వర్ ఎంట్రీ భాస్కర్ కుమారుడు ప్రవీణ్ కుమార్ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్య క్రమం బుధవారం లాంఛనం గా ప్రారంభించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఈ నమోదు ప్రక్రియ మొదలు పెట్టారు. సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తిని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇందుకు కార్యకర్తలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, గరికపాటి రమేష్ బాబు, ఎస్వీ రమణ, శైలజ, బి.డి. బాలాజీ, కొండేటి గోపాల్, కూనాటి నాగరాజు, వేదం కృష్ణయ్య, జీపాలెం తేజోవతి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం తనిఖీ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమలలోని ధర్మగిరి వేద విజ్ఞాన పీఠాన్ని బుధవారం సాయంత్రం టీటీడీ అదనపు ఈవో సి హెచ్ వెంకయ్య చౌదరి పరిశీలించారు. అందులో భాగంగా వేద విజ్ఞాన పీఠంలో వేద విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో సిఈ సత్యనారాయణ, ధర్మగిరి ప్రిన్సిపల్ అవధాని, విజిఓ శ్రీరాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి సీఐగా సుబ్బరామిరెడ్డి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి సిఐగా బుధవారం సుబ్బరామిరెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. నగరి రూరల్ పోలీస్ స్టేషన్ నుండి ఆయన చంద్రగిరికి బదిలీ అయి వచ్చారు. ఇక్కడ పనిచేస్తుండిన సిఐ రామయ్య తిరుపతి ఎస్ వి విశ్వవిద్యాలయ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ చంద్రగిరిలో ఎర్రచందనం, గంజాయి, జాతీయ రహదారి ప్రమాదాలు ను నిర్మూలించే దిశగా పనిచేస్తానని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో ప్రజలందరూ సహకరించాలని కోరారు. పదవీ బాధ్యతలు చేపట్టిన సిఐకి స్థానిక సిబ్బంది రాజకీయ నాయకులు స్వీట్లు అందించి స్వాగతం పలికారు. ఇక్కడ నుండి ఎస్వి విశ్వవిద్యాలయం పోలీస్ స్టేషన్కు బదిలీ అయిన సిఐ రామయ్యను మంగళవారం ఎస్సైలు అనిత రవీంద్ర నాయక్ రైటర్ సుధాకర్ సిబ్బంది ఆత్మీయ సమావేశం నిర్వహించి దుశ్శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఎన్నికల సందర్భంగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి రామయ్య కృతజ్ఞతలు తెలిపారు.

పుంగనూరు మున్సిపల్ కమిషనర్గా మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు మున్సిపల్ కమిషనర్గా పనిచేస్తున్న నరసింహ ప్రసాద్ రెడ్డి పదోన్నతిపై చిత్తూరు కార్పొరేషన్ కు బదిలీ కావడంతో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న మధుసూదన్ రెడ్డి పుంగనూరు మున్సిపల్ కమిషనర్గా బదిలీ కావడం జరిగింది అందులో భాగంగా ఆయన బుధవారం రోజున కమిషనర్గా బాధ్యతలు చేపట్టడం జరిగింది ఆయనకు టిడిపి నేతలు స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు పట్టణ అభివృద్ధి కొరకు ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు పారిశుద్ధ్య పనుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండి మున్సిపల్ అధికారులు కేటాయించిన ప్రాంతాల్లో మాత్రమే చెత్త వేయాలని కోరారు ప్రజ ఆరోగ్యమే మన ఆరోగ్యంగా భావించి అందరూ నడుచుకోవాలని కోరారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-దొరవారి సత్రం: దొరవారి సత్రం మండల కేంద్రంలోని ఊట గుంట సమీపంలో ఉన్న ముళ్లపదల్లో అనుమాన స్పందన స్థితిలో మహిళ మృతి దేహం ఉన్నట్లు ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు వివరాలు మేరకు గుర్తు తెలియని మహిళ అనుమాన స్పందన స్థితిలో చనిపోయి మూడు రోజులు అయింది అన్నారు. చనిపోయిన ఈ మహిళకు సుమారు 35 సంవత్సరాలు వయసు కలిగి ఉంటుందని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు మృతదేహాన్ని పరిశీలించారు. అప్పటికే మృతి దేహం పూర్తిగా దెబ్బతింది. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం ఈ కేసును పలు కోణాల్లో దర్యాప్తు చేస్తామని ఆయన అన్నారు. వీరితోపాటు నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు, ఎస్ఐ అజయ్ కుమార్ ఉన్నారు.

80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ

విశాలాంధ్ర-పుంగనూరు: 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారిని జ్యోతి ఎమ్మార్వో కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన మండల్ పార్టీ అధ్యక్షులు విరుపాక్షి టిడిపి సీనియర్ నాయకులు సివిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు ఉలవలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో రైతులకు ప్రత్యామ్న పంట వేసుకొని విధంగా వైయస్సార్ పార్టీ ప్రభుత్వం ఉలవలు పంపిణీ చేయలేదన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాలంలోనే రైతులకు 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ చేయడం జరుగుతున్నది అన్నారు రైతులు ఉలవలు తీసుకుని ప్రత్యామ్నాయ పంట వేసుకొని లాభసాటిగా ఉండాలని రైతులను కోరుతున్నాను అన్నారు ఇవే కాకుండా రాబోయే రోజుల్లో రైతులుకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం నుండి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ గిరి చేతన్య రాయల్ గంగాధర్ రామ బాబు వెంకట్ రెడ్డి శీనా మోహన్ రెడ్డి వేణు అమర తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం
- అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: వినాయక చవితి వేడుకలకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి అని అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ హాలు నందు అదన కమిషన్ చరణ్ తేజ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య వరసిద్ధ వినాయక ఉత్సవ నిర్వహణ, కార్యక్రమం మహోత్సవానికి చేయవలసిన ఏర్పాట్ల పై శ్రీ వరసిద్ధ వినాయక మహోత్సవ కమిటీ నిర్వాహకులు, తదితరులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలో వినాయక చవితి పండుగను వేడుకగా ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటులను పూర్తి చేయాలని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు జరిగే ప్రాంతాలలో డెకరేషన్,లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. శానిటేషన్, బ్లీచింగ్, త్రాగునీటి సదుపాయం, బ్యారికేడింగ్ ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల అత్యవసర వైద్య సదుపాయం నిమిత్తం మెడికల్ క్యాంపు, అంబులెన్స్, పారామెడికల్ స్టాఫ్, మందులు అందుబాటులో ఉండాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ అధికారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతి భద్రతలు ఉండేటట్లు చూడాలన్నారు. పండుగ మొదటి రోజు నుండి పెద్ద క్రేన్లు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఉండాలన్నారు. మట్టి గణపతి నీ పూజిస్తాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, తిరుపతి ఆర్ డి ఓ నిశాంత్ రెడ్డి, డిఎస్పి రామకృష్ణ ఆచారి, డిఈ విజయకుమార్ రెడ్డి, తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ప్రతినిధులు సామంచి శ్రీనివాస్, భానుప్రకాష్ రెడ్డి, గుండాల గోపి, ఆరసి మునికృష్ణ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజిమెట్ ఆఫీసర్ డా. శ్రీనివాసులు, విద్యుత్ శాఖ డిఈ వాసు రెడ్డి, రవీంద్రా రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్ సర్వీస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: 15 సంవత్సరాల నుండి వరదయ్యపాలెం టు సూళ్లూరుపేట వయా సంతవేలూరు మీదుగా నిలిపివేసిన ఆర్టీసీ సర్వీసును తిరిగి ప్రారంభించడానికి గత నెలలో మండల టీడీపీ యువ నాయకులు నంద కిషోర్ రెడ్డి సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.మండలంలో రెండో మేజర్ పంచాయతీగా ఉన్న సంతవేలూరు గ్రామానికి కనీస బస్సు సౌకర్యం లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన తక్షణమే ఆర్టీసీ అధికారులతో సంప్రదించి ఆయన ఆదేశాలతో స్పందించిన ఆర్‌యం, డిపో మేనేజర్ బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు వరదయ్యపాలెం నుండి సూళ్లూరుపేట వయా సంతవేలూరు బస్సు సర్వీస్ ను ఎమ్మెల్యే చేతులు మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి సబ్సిడీ ఉలవల పంపిణీ

విశాలాంధ్ర-వి.కోట: మండలంలో నేటి బుధవారం నుండి రైతులకు ఉలవలు సబ్సిడీపై అందజేయనున్నట్లు వ్యవసాయాధి కారిణి రాజ్యలక్ష్మి తెలిపారు. మండలంలో వేరుశనగ సాగు చేయకుండా మిగిలిన పోయిన విస్తీర్ణం లో ప్రత్యామ్నాయం గా ఉలవలు సాగు చెయ్యడానికి ప్రభుత్వం 80 శాతం రాయితీ పై మండలం లోని 22 రైతు సేవా కేంద్రాలలో 525 క్వింటాలు ఉలవల విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక కేజీ పూర్తి ధర 87 రూపాయలు కాగా రాయితీ 69 రూపాయల 60 పైసలు సబ్సిడీ పోను రైతు కిలో ఉలవలకు చెల్లించవలసినది కేవలం 17.40 రూపాయలు అన్నారు. 10 కేజీల బస్తా విలువ 174 రూపాయలు గా పేర్కొన్నారు. 5వ తేదీ బుధవారం బైరుపల్లి, చింతమా కులపల్లి, కుంభార్లపల్లి, నెర్నిపల్లి, సద్దుల కుప్పం, మద్దిమాకులపల్లి, తోటకనుమ, పాముగానిపల్లి, బోయచిన్నగానపల్లి, పెద్దభరినేపల్లి, శివునికుప్పం, యాలకల్లు, పత్రపల్లి, పడిగలకుప్పం, కొంగాటం, బోడిగుట్టపల్లి, గోనుమా కులపల్లి రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకొని విత్తనాలు పంపిణీ చేయబడును.సోమవారం 9వ తేదీమురదం దొడ్డి, జవునిపల్లి, కృష్ణాపురం, వీకోట, ఓగు రైతుసేవాకేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకొని విత్తనాలు పంపిణీ చేయబడును. ఇందుకు గాను రైతులు పట్టాదార్ పాసుబుక్, ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబర్ తీసుకొని వెళ్ళాలి. కావున అవసరమైన రైతులు విత్తనాలు తీసుకొని పంట సాగు చేయవలసినదిగా కోరడమైనది.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక

విశాలాంధ్ర-చిన్నగొట్టిగల్లు: తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం, ప్రాథమిక పాఠశాల చినిగేపల్లి లో పనిచేయుచున్న ఉపాధ్యాయులు జీ.తారకనాథ్ సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా తిరుపతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయి లుగా అవార్డు తీసుకోబో తున్నారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

రాయితీపై ఉలవ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: రొంపిచర్ల మండలం బొమ్మయ్యగారి పల్లి పంచాయతీలోని రైతు సేవా కేంద్రంలో అంతర పంటగా సాగు చేసేందుకు రైతులకు 80 శాతం సబ్సిడీపై ఉలవ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు రొంపిచర్ల మండల వ్యవసాయ అధికారి సుధారాణి తెలిపారు. బొమ్మయ్యగారి పల్లి సచివాలయంలో రైతులకు విత్తనాలు పంపిణీ కార్యక్రమానికి ఉయ్యాల రమణ మరియు, వంకాయ తులసీరామ్, ఓబులేశ్వర్ రెడ్డి, మరియు సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. ఉలవలు కావలసిన వాళ్లు రైతు సేవా కేంద్రంలో ఆధార్ కార్డు, పాస్ బుక్ జిరాక్స్, ఇచ్చి బయోమెట్రిక్ పద్ధతిలో విత్తనాలు పొందవచ్చు అని అధికారులు తెలిపారు.

పట్టణ సమస్యలను కలెక్టర్‌కు వివరించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-పుంగనూరు: ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేయ డానికి వచ్చిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను బుధవారం టిడిపి నేతలు సయ్యద్ సుహేల్ భాష వెంకట ముని యాదవ్ సద్దాం హుస్సేన్ ముగ్గురు ఆయనను కలిసి సన్మానించి పట్టణంలో ఉన్న సమస్యలను ఆయనకు వివరించడం జరిగింది పట్టణ అభివృద్ధి కొరకు నిధులు ఏర్పాటు చేయాలని తద్వారా పట్టణంలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం చేయడానికి అవకాశం ఉంటుందని అదేవిధంగా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని వారు కోరడం జరిగింది. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారం కోసం నిధులు విడుదల చేయడం జరుగుతుందని తద్వారా పట్టణ అభివృద్ధి చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన వారికి వివరించారు. మరల పట్టణాన్ని సందర్శించి సమస్యలను గుర్తించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించాలి

ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: దేశంలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం సూళ్లూరుపేటలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. రాష్ట్ర సమితి పిలుపుమేరకు భారత కమ్యూనిస్టు పార్టీ సూళ్లూరుపేట, సత్యవేడు నియోజకవర్గాల సమితులు సంయుక్తంగా ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవోకార్యాలయం లో మెమోరాండం సమర్పించారు. ఈ ధర్నాలో తిరుపతి జిల్లా సిపిఐ కార్యదర్శి మురళి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత 200 నుండి 300 శాతం పైగా ధరలు పెరిగిపోవడం జరిగింది. నిత్యావసరమైన పప్పు దినుసులు, వంటల నూనెలు, బియ్యం, చింతపండు, కాయగూరులు ధరలు ఆకాశం అంటి సామాన్య, మధ్యతరగతి ప్రజలు కనీసం మూడు పూటలా తిండికి నోచుకోని దుస్థితిలో ఉన్నారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు చిన్ని రాజ్, మోదుగుల పార్థసారథి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వేనాడు గంధ మహోత్సవానికి జెండా స్థాపన

విశాలాంధ్ర-తడ: ఆసియా ఖండంలోని అతి పొడవైన సమాధి గల వేనాడు గంధమహోత్సవానికి ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈనెల 10వ తేదీన జరగనున్న గంధోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం జెండా ఆవిష్కరణ నిర్వహించారు. 144 అడుగుల పొడవు 634 సంవత్సరాల చరిత్ర కలిగిన బాబా హాజరత్ షేక్ దావుద్ షావలిల్లా, కరమతుల్లా అల్లా తాత గా ప్రసిద్ధి చెందిన వేనాడు దర్గాలో ఏటా నిర్వహించే గంధ మహోత్సవానికి దర్గాను సందర్శించేందుకు విశేష సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. ఈ కార్యక్రమం ప్రారంభ కార్యక్రమంగా దర్గా సమీపం లో జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గ్రామం లోని హిందువులే గంధ మహోత్సవాన్ని నిర్వహిస్తారు.

చోరీకి గురైన లారీ పట్టివేత.. ముగ్గురు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట పట్టణంలో ఇటీవల సూర్య గురి అయిన లారీని స్వాధీనం చేసుకోవ డంతో పాటు, లారీ చోరీకి పాల్పడ్డ ముగ్గురు నిందితు లను అరెస్టు చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు తెలియజే శారు. బుధవారం నాయుడు పేట డిఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావే శంలో జిల్లా ఎస్పీ లారీ చోరీ వివరాలను తెలియజేశారు. నాయుడుపేటకు చెందిన వేముల బాలాజీ లారీని డ్రైవర్ రవి కర్నాటకలోని దేవగిరి లోని ఎన్ఎల్ఆర్ మెటాలిక్ కంపెనీ లో ఇనుప రాడ్లను లోడ్ చేసుకొని తమిళనాడు లోని అంబత్తూరు కు వెళ్తూ మార్గ మధ్యలో నాయుడుపేట - కాళహస్తి రోడ్డుకు దక్షిణం వైపుగా బాలాజీ తండ్రి ఆంజనేయులుకు చెందిన కట్టెల దొడ్డి వద్ద లారీని ఆపి తాళం క్యాబిన్లో పెట్టి ఇంటికి వెళ్లి మరుసటి రోజు తెల్లవారుజామున నాలుగు గంటల 30 నిమిషాల సమయంలో లారీని అంబత్తూరుకు తీసుకొని వెళ్ళి నిమిత్తం లారీ ఉన్న ప్రదేశమునకు రాగా లారీ కనిపించలేదు.లారీ దొంగతనం జరిగినట్లు గుర్తించి లారీ డ్రైవర్ తన యజమాని బాలాజీకి తెలియజేయడంతో బాలాజీ నాయుడుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనితో నాయుడుపేట పట్టణ ఇన్స్పెక్టర్ ఎం బాబి తన సిబ్బందితో బృందాలుగా ఏర్పడి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు మరియు హైదరాబాద్ లో తిరిగి ముద్దాయిలను గురించి విలువైన సమాచారం సేకరించి ఆ ముద్దాయిలపై నిఘా ఉంచి సెప్టెంబర్ 4వ తేదీ ఉదయం 11 గంటలకు వెంకటగిరి - ఏర్పేడు రోడ్డులోని ఎస్ఆర్‌వీఎల్ కళ్యాణ మండపం వద్ద ముద్దాయిలను అరెస్ట్ చేసి లారీని అందులోని సరుకు ఇనుపరాడ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు..ముద్దాయిలు అచంట గంగాధర్ రావు పై పలు పోలీస్ స్టేషన్లలో 35 కేసులు ఉన్నాయని ఇతనితోపాటు హైదరాబాద్ కు చెందిన సయ్యద్ ఇక్బాల్,మొహమ్మద్ అబ్దుల్ రహీం లపై పలు పోలీస్ స్టేషన్లో సుమారు 12 కేసులు నమోదయి ఉన్నాయని, ఎస్పి ఎల్ సుబ్బరాయుడు తెలియజేశారు.ముద్దాయిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గంజాయిరహిత జిల్లాగా మార్చుదాం: జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చుదామని నాయుడుపేటలో తిరుపతి ఎస్పి సుబ్బరాయుడు అన్నారు. నాయుడుపేట డిఎస్పి కార్యాలయం నందు బుధవారం నాయుడుపేట డిఎస్పి చెంచుబాబుతో కలిసి మారకద్రవ్యాలకు వ్యతిరేకంగా గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి జిల్లా గంజాయిరహిత జిల్లాగా తీర్చిదిద్దే విషయంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు గంజాయిపై సమాచారం ఉంటే తమ సిబ్బందికి తెలియజేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గంజాయి అమ్మే వ్యక్తుల వివరాలు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు స్టేషన్ ఇన్‌స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర సార్వత్రిక విద్యాపీఠం సూపరింటెండెంట్ జెవి నాగేంద్ర రావు అన్నారు. తిరుపతి జిల్లా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ తిరుచానూరు నందు బుధవారం జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలతో అడ్మిషన్ల ప్రక్రియపై అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగేంద్ర రావు మాట్లాడుతూ అడ్మిషన్ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను మాత్రమే వసువులు చేయాలని చెప్పారు. అధికారులు అందించిన మార్గదర్శకాలను తప్పక పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ అధ్యయన కేంద్రమైనా అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే ఆ కేంద్రాన్ని ఇనాక్టివ్ చేయాలని డైరెక్టర్ ఆదేశించినట్లు వివరించారు. ఓపెన్ స్కూల్ లక్ష్యాన్ని ఛేదించడంలో అందరి కృషి అవసరమని నాగేంద్రరావు తెలియజేశారు. అధ్యయన కేంద్రాల పరిధిలో రెగ్యులర్ పది, ఇంటర్మీడియట్ నందు ఫెయిల్ అయివున్న విద్యార్థుల వివరాలను సేకరించి, వారిని సంప్రదించి ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ పొందేటట్టు కృషి చేయాలని తెలియజేశారు. తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి వి.శేఖర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లను కూడా రెగ్యులర్ పాఠశాల సర్టిఫికెట్లతో సమానమైనవన్నారు. ఎవరో చేసే పొరపాట్లకు వ్యవస్థకు చెడ్డ పేరు రావటం సరికాదని అన్నారు. ఓపెన్ స్కరీల్ లో చదవటానికి, రాయటానికి కనీస విషయ పరిజ్ఞానం వున్న వారినే అడ్మిషన్ చేసుకోవడం మంచిదని సూచించారు. అడ్మిషన్ కోసం వచ్చిన విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రవేశం ఇవ్వాలన్నారు. అడ్మిషన్ల పక్రి్రయ అంతా పారదర్శకంగా వుండాలని చెప్పారు. ఓపెన్ స్కూల్ నడపటం సామాజిక సేవా కార్యక్రమంగా డీఈఓ అభివర్ణించారు. అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలు జాతి నిర్మాణంలో భాగస్వాములన్న సంగతి మరువకూడదని హితవు పలికారు. అడ్మిషన్ల సందర్భంగా ఎలాంటి అవినీతికి తావు లేకుండా చూడాలని కోరారు.పుస్తకాలు, సర్టిఫికెట్లను అభ్యర్థులకు పోస్టులో పంపుతున్నారని, దీని వలన పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. ఓపెన్ స్కూల్ రాష్ట్ర డైరెక్టర్ నాగేశ్వరరావు చరవాణి ద్వారా తన సందేశాన్ని అందించారు. అందరి దృష్టి కోపం స్కూల్‌పై ఉన్నదని దానికి తగ్గట్టుగా సమన్వయకర్తలు మసలుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కేంద్రానికి మార్గదర్శకాలతో కూడిన ప్రాస్పెక్టస్ అందించామని, వాటిని అనుసరించి అడ్మిషన్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మరియు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్, గురుస్వామి రెడ్డి, తిరుపతి జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలు, జిల్లా విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి: సర్పంచ్ వెంకటేష్



విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు రూరల్ మండలంలోని తణుకు పంచాయతీ పరిధిలో 14 గ్రామ పల్లెల్లో చంద్రన్న నాయుడు కండ్రిగ తడుకు గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు శుభ్రం చేయడం డ్రైనేజీ పూడిక తీయడం బీజింగ్ క్లోరైడ్ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పంచాయతీ నిధులతో జెసిపి సహాయంతో స్వయంగా గ్రామ సర్పంచ్ వెంకటేష్ బొబ్బిలి పరిశుభ్ర పనులు ప్రారంభించారు. ప్రతి పల్లెల్లో వీధిలైట్లు తాగునీరు కొరత లేకుండా అన్ని విధాలుగా ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా సేవలు అందిస్తామని తెలిపారు. ఎప్పటికప్పుడు పనులు త్వర త్వరగా చేపడుతున్నారు. గ్రామస్తులు కూడా సర్పంచ్ వెంకటేష్ ను హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ కార్యదర్శి సర్పంచు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

భావితరాలను తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత గురువులపైనే ఉంది

తన కంటే ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యను నేర్పించేవాడే గురువు : నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణంలో వీఎస్ఎన్ కల్యాణ మండపం నందు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన గురుబ్రహ్మ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందించే కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్న గాలిముద్దుకృష్ణమ నాయుడు కూడా గురువుగా, అధ్యాపకులుగా ఉండి. అనంతరం విద్యాశాఖామంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడంలో గురువులకు కృషి ఎంతో ఉంటుందని తెలిపారు. 2047 సంవత్సరానికి అభివృద్ధి దిశగా ప్రపంచంలో భారతదేశం రెండో స్థానంలో ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెప్పడం వెనుక ప్రధాన పాత్ర గురువులదేనని తెలిపారు. అనంతరం నగరి నియోజక వర్గంలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులలో విద్యార్థి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉత్తమ సేవలందించినటువంటి ఉపాధ్యాయులను గుర్తించి వారికి గురుబ్రహ్మ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను సంస్థ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల, సమన్వయకర్త డాక్టర్ మొర్రిమేకల దేవరాజులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి శేఖర్, డిఓఐ వై.ప్రభాకర్ రాజు, ఎంఈఓలు పాల్గొన్నారు..

బొజ్జల కుటుంబంపై బురదజల్లితే సహించం

- పరిపాలన దక్షత బొజ్జల కుటుంబానికే చెల్లు
- టిడిపి నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ అంటే నీతి నిజాయితికి మారు పేరు అని, అటువంటి తెలుగుదేశం పార్టీలో శ్రీకాళహస్తి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డిపై కుటుంబ పాలన అని బురదజల్లే ఆరోపణలు చేస్తే సహించేది లేదని టిడిపి నాయకులు వైసిపి నాయకులను హెచ్చరించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు, విజయ్ కుమార్ నాయుడు, కామేష్ యాదవ్, సుబ్బయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నాయకుడు మాజీ మంత్రి దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని, మచ్చలేని నాయకుడిగా శ్రీకాళహస్తి ప్రజలు గుండెల్లో నిలిచిపోయిన నాయకుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అని, అటువంటి కుటుంబం నుంచి వచ్చిన బొజ్జల సుధీర్‌రెడ్డిపై నరంలేని నాలుక ఎటుపడితే అటు మాట్లాడుతుంది అన్న చందంగా వైసిపి విమర్శలు చేయడం సరికాదన్నారు. గత 5 సంవత్సరాల వైసిపి పాలన శ్రీకాళహస్తి ఎంత వెనుకబడి ఉందో ప్రజలు గమనించారని, టిడిపి పాలన వచ్చిన 80 రోజుల పాలనలో శ్రీకాళహస్తీశ్వరాలయం ఎంత అభివృద్ధి చెందిందో శ్రీకాళహస్తి ప్రజలకు తెలుసున్నారు. స్కిట్ ఇంజనీరింగ్ కాలేజిని మూసివేసిన ఘనత వైసిపికి దక్కిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ఆనాడు మంత్రి కామినేని శ్రీనివాస్‌తో మాట్లాడి శ్రీకాళహస్తికి ఆసుపత్రి వచ్చేలా చేశారని, 100 పడకల ఆసుపత్రి, కాలేజీలు, బిసి హాస్టల్స్ ఇలా అనేకం గత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో వచ్చాయన్నారు. గత 5 సంవత్సరాల వైసిపి అవినీతి ఎక్కడ బయట పడతాయోనని ఇలా టిడిపిపై విమర్శలు చేసి తప్పించుకోలేరన్నారు. రాజీవ్‌నగర్‌లో అవినీతిపై అధికారులు తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. బొజ్జల కుటుంబం జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. గత 5 సంవత్సరాలలో అభివృద్ధిలో శ్రీకాళహస్తిని 20 సంవత్సరాలకు వెనక్కి నెట్టారన్నారు. రాజీవ్‌నగర్ ప్రజలకు వైసిపి పార్టీ ఆఫీసులో కూర్చొని పట్టాలు పంపిణీ చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. తండ్రి, కూతురు, కుమారుడు, అత్త, భార్య, భావమరిది అందరు గత 5 సంవత్సరాలు ఎవరు పరిపాలించారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ప్రజల బాగోగులు చూసుకునేందుకు అన్ని ఎమ్మెల్యే చూసుకోలేరని, అటువంటప్పుడు ప్రజలను పరామర్శించేందుకు, వారి సమస్యలు తెలుసుకునేందుకు మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, ఎమ్మెల్యే సతీమణి ప్రజా క్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని, వారి సమస్యలను ఎమ్మెల్యేకు తెలిపి, వాటిని పరిష్కరించడం వైసిపికి మింగుడు పడటం లేదన్నారు. ఎదైనా సమస్య ఉంటే ఎమ్మెల్యేతో ప్రజా క్షేత్రంలో మాట్లాడాలని కోరారు. అభివృద్ధి గత 80 రోజుల్లో ఎంత జరిగిందో ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధికి నోచుకోని డ్రైనేజి కాలువలు, వీధి లైట్లు, హాస్టళ్ల అభివృద్ధి ఇలా అనేకం బొజ్జల సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక వాటిని ఈ మూడు నెలల పాలనలోనే పరిష్కరించారని తెలిపారు. అధికారులకు ట్రాన్స్‌ఫర్స్ ఏవైనా ఇబ్బంది ఉంటే తెలియజేస్తే వారి సమస్యలను పరిష్కరించేందుకు పై అధికారులకు పంపిస్తామని ఎమ్మెల్యే తెలిపారన్నారు. ఎస్‌టిల అభివృద్ధికి ఎస్‌టిల ఏరియాలలో డెవలప్‌మెంట్ కింద సిమెంటు రోడ్లు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారన్నారు. కుటుంబ పాలన తెలుగుదేశం పాలనలో ఉండదన్నారు. గత 40 ఏళ్లుగా బొజ్జల కుటుంబం అంటే ఒక బ్రాండ్, ఎక్కడా అవినీతి లేని పరిపాలన అని ప్రజలకు తెలుసు. భార్య శ్రీవాణి, కూతురు పవిత్రారెడ్డి, కుమారుడు ఆకాష్‌రెడ్డి, బావమరిది ఎస్ఎస్ఆర్, అత్త పాలన చేశారని, ఆ రోజు ఇసుకను వేలాది ట్రాక్టర్లు, లారీలలో తోలి సొమ్ము చేసుకున్నారని, భూకబ్జాలు 6500 ప్లాట్లు సలీమ్, బుల్లెట్ జయశ్యామ్, మున్నా రాయల్, అంజూరు తారకశ్రీనివాసులు దాదాపు 10-11 మంది ముఖ్య నాయకులు దోచేస్తే ఇవి మీడియాకు, పత్రికలకు కనపడలేదని అని ప్రశ్నించారు. కుటుంబ పాలన అంటే గత 5 సంవత్సరాలలో చూపించింది ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి. ఆనాడు ప్రతి కార్యక్రమానికి పవిత్రరెడ్డి హాజరయ్యేవారన్నారు. సెంటు భూమి కబ్జా చేసినా నా గడప తొక్కవద్దని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తి టిడిపి నాయకులను హెచ్చరించారని, అటువంటి నాయకుడిపై ఆరోపణలు సరికాదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో బిసి హాస్టళ్ల అభివృద్ధికి నోచుకోలేదని, అది గమనించిన బొజ్జల సుధీర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో హాస్టళ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టి హాస్టళ్ల విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న బొజ్జల కుటుంబంపై విమర్శలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెలికం పాపిరెడ్డి, మిన్నల్ రవి, ఢిల్లీ బాబు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులుకోబాక లక్ష్మణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఓలు ఇంటింటి సర్వేను పారదర్శకంగా చేపట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర – తడ : బీఎల్ఓలు గ్రామాల్లో చేపట్టే ఇంటింటి సర్వే ను పారదర్శకంగా చేపట్టాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు .తడ మండల పరిధిలోని కాదలూరు,తడ కండ్రిగ గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేసిన ఆయన బీ ఎల్ఓలకు పలు సూచనలు అందించారు. ఫోటో ఎలెక్టోరల్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 కొరకు బీ ఎల్ ఓ లు తప్పని సరిగా వారి పరిధిలోని ఇంటింటి గృహ సందర్శన చేసి సర్వేను పారధర్శకంగా బాధ్యతగా చేపట్టాలని ఓటర్ల జాబితాను పరిశీ లించి వివరాలను అప్డేట్ చేసి ధృవీకరణ చేయాలని ఫోటో అస్పష్టంగా ఉన్న వాటిని సరిచే యాలన్నారు. కాదలూరు,తడ కండ్రిగ గ్రామాల్లో బిఎల్ఓలు చేపట్టిన గృహ సందర్శన ద్వారా సర్వే చేపట్టి ఓటర్ల జాబితా పరిశీలించి మార్గదర్శకాల మేరకు ఎలక్టరల్ జాబిత ఎపిక్‌లో గుర్తించిన ఏదైనా లోపాలను సవరించి చిత్ర నాణ్యత మెరుగు పరచి పోలింగ్ స్టేషన్ల మరియు సరిహ ద్దుల ఖరారు వంటి ప్రాథమిక సవరణ కార్యాచరణలు చేపట్టాలని తెలిపారు ఒక కుటుంబంలోని వారు అందరూ ఒకే పోలింగ్ కేంద్ర పరిధిలో ఉండేలా వారితో మాట్లాడి డూప్లికేషన్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు . ఆబ్జెక్టివ్ ఓటర్ పోలింగ్ కేంద్ర పరిధిలో ఓటరుగా చేర్చుటకు తొలగింపుకు షిఫ్టింగ్ చిరునామా మార్పు వంటి వాటి కొరకు సంబంధిత ఫారం మేరకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే ఈ అక్టోబర్ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని అలాగే జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండా పోతున్న వారిని గుర్తించి వారిని నూతన ఓటరుగా నమోదు కొరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కార్యాలయం డిఏఓ రవికుమార్ ,తడ ఎంపీడీవో విజయ్‌కుమార్, తడ ఎస్ఐ కొండపనాయు డు తదితరులు పాల్గొన్నారు.

అమ్మనాన్నల తరువాత గురువులకు ఆ స్థానం ఇవ్వాలి

- విద్యార్థిని విద్యార్థులకు సిబిఐ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ పిలుపు
- మహతి ఆడిటోరియంలో ఎన్నారై విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే, టీచర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర – తిరుపతి : విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిబిఐ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. తిరుపతి మహతి కళాక్షేత్రంలో బుధవారం తిరుపతి ఎన్నారై విద్యాసంస్థల ఫ్రెషర్స్ డే టీచర్స్ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిబిఐ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు గొప్పతనాన్ని తెలుసుకోవాలని, ఆనాడు పార్వతీ పరమేశ్వరుల గొప్పతనాన్ని కుమారులు గణపతి సుబ్రహ్మ ణ్యం స్వామీల పోటీల్లో విజయం సాధించిన గణపతి స్వామి గొప్ప తనాన్ని వివరించారు. అమ్మ నాన్నల తర్వాత గురువు గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చిన్న నాటి నుండి శ్రద్ధగా చదవాలని, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ లాగా అలాగే ఎన్ఆర్ఐ విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు తయారు కావాల న్నారు. మనసు బుద్ధి హృదయం ఏకాగ్రతతో చదువుకొని స్వామి వివేకానందాను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సెల్ఫోన్ వాట్సాప్ ఫేస్బుక్కు, బిగ్ బాస్ లాంటి చెత్త ప్రోగ్రామ్స్ కు ఫుల్ స్టాప్ పెట్టి తన జీవిత లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. ఎన్నారై విద్యార్థిని విద్యార్థుల గొప్పతనం ఏమిటో దేశానికి తెలియజేయా లన్నారు.విద్యార్థిని విద్యార్థులు చదువులో వాయిదా పద్ధతిని మానుకోవాలని హితవు పలికారు. విద్యార్థి దశ నుండే కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని అంతేకాకుండా చదువు విషయంలో గురువు చెప్పిన పాఠాలు అర్థం కాని సందర్భంలో ప్రశ్నించి అర్థం తెలుసుకొని విద్యార్థిని విద్యార్థులు వారి గమ్యస్థానాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన పలు సాం స్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎన్నారై విద్యాసంస్థల ఫైనాన్స్ డైరెక్టర్ భాస్కరరావు,సీఈవో జుపిటర్ ప్రసాద్ రావు, మరియు రమేష్ బాబు,ప్రిన్సి పాల్స్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూపతేశ్వరకోన దొడ్డిమిట్ట వద్ద 19 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

టాస్క్‌ఫోర్స్ పోలీసుల అదుపులో ఇద్దరు స్మగ్లర్లు

విశాలాంధ్ర– సత్యవేడు: సత్యవేడు ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని నాగలాపురం మండలం భూపతేశ్వర కోన దొడ్డిమిట్ట ప్రాంతానికి సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 19 ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు.ఇందుకు సంబంధించి ఇద్దరు స్మగ్లర్లును అదుపు లోకి తీసుకున్నారు.వివరాలు ఇలా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్,తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డి బృందం మంగళవారం రాత్రి బీరకుప్పం సెక్షన్ భూపతిశ్వర కోన ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు.ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం భూప తేశ్వర కోన వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు.దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించి చుట్టు ముట్టారు.ఈ క్రమంలో దుంగలు పడేసి పారిపోవ దానికి ప్రయత్నించారు.అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా ఇద్దరూ స్మగ్లర్లను పట్టుకున్నారు. మరి కొందరు దుంగలు పడవేసి పారిపోయారు.కాగా టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో భూపతిశ్వర కోన దొడ్డిమెట్ట ఎస్టీ కాలనీ చెందిన మునుస్వామి,బీరకుప్పం దళితవాడకు చెందిన మనీ ఉన్నట్టు ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రఫీ పేర్కొన్నా రు.స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను,ఇద్దరు స్మగ్లర్ల ను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ గాలింపులో బీరకుప్పం ఫారెస్ట్ సెక్షన్ అధికారి దేవరాజులు,గార్డు తులసయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి : సిపిఐ

విశాలాంధ్ర – చిత్తూరు: నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలి, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ నిరసన కార్యక్రమం చేపట్టింది.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు సెప్టెంబర్ 1 నుండి 6వ తేదీ వరకు జరుగుతున్నది అందులో భాగంగానే చిత్తూరు తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా 6వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గోడపత్రికలను విడుదల చేశారుఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 143 కోట్ల మంది ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలో భాగంగా నిత్యావసర ధరలు రోజు రోజుకు పెరుగుతూ ఆకాశం ఎత్తుకు ఎదిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించడంలో కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు నిరుపేద ప్రజలు మార్కెట్లో కొనలేని పరిస్థితిలో ఉన్నారని సరిగ్గా ఒక పూట భోజనం తినే పరిస్థితి కూడా కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు . కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని ఎన్నికల్లో ప్రజలను నమ్మబలికి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం దారుణం అన్నారు నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హత గల ప్రతి నిరుపేదలకు రేషన్ కార్డు మంజూరు చేయాలని, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని ,కేరళ రాష్ట్రం తరహాలో ప్రభుత్వ చౌక దుకాణాల్లో అన్ని రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం మంజూరు చేసి ప్రభుత్వమే గృహ నిర్మాణం చేపట్టాలని కోరుతూ దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ధర్నాలు నిరసనలు జరుగుతున్నాయి. అందులో భాగంగా నే సెప్టెంబర్ 06 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు పార్టీ సీనియర్ నాయకులు కె.మణి, జిల్లా కౌన్సిల్ సభ్యులు విజయగౌరీ ,జమీలాబీ, కుమారి ,కవిత, రఘు, గజేంద్ర బాబు , చంద్రయ్య , రవి, రమేష్ బాబు, కుమార్ , మస్తాన్, అహమద్ ఖాన్, చాంద్ భాష, జీవా, దుర్గ ,చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పునరుద్ధరణలో ఎస్పిడిసిఎల్ ఉద్యోగులు

ఏపిఎస్ పిడిసిఎల్ నుంచి 65 బృందాలతో 810 మంది

సిఎండి సంతోషరావు నేతృత్వంలో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

విశాలాంధ్ర – తిరుపతి: భారీ వర్షాల కారణంగా విజయవాడలో అతలాకుతలమైన విద్యుత్ వ్యవస్థను సరిదిద్దేందుకు విద్యుత్ సంస్థల అధికారులు, సిబ్బంది రేయింబవళ్ళు శ్రమిస్తు న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ల ఆదేశాలకు అనుగు ణంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నారు. విజయవాడ పట్టణ పరిధిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల పర్యవేక్షణ బాధ్యతలను ఏపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావుకు అప్పగించారు. ఆయన మూడు రోజులుగా విజయవాడలోనే వుంటూ విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్నారు. గృహ సముదాయాల్లో భారీగా చేరిన వరదనీటిని సైతం లెక్కచే యకుండా యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తును పునరుద్ధరించేందుకు తీవ్రంగా కృషి చేస్తు న్నారు. ఏపిఎస్ పిడిసిఎల్ నుంచి 65 బృందాల ద్వారా మొత్తం 810 మంది అధికారులు, సిబ్బంది ఈ పునరుద్ధరణ పనుల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు మాట్లాడుతూ విజయవాడ పట్టణ పరిధిలో ప్రస్తుతం తాగునీటికి సంబంధించిన విద్యుత్ సర్వీసులు, గృహ సర్వీసుల పునరుద్ధరణకు అత్యంత ప్రాధాన్యతని స్తున్నామని వివరించారు.అతితక్కువ సమయంలోసరఫరాపునరుద్ధరణ పనులను పూర్తిచేస్తామని తెలియజేశారు.